## ః “ సుందరకాండ పఠనం ” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 17.01.2021 ః

**01.** పల్లవి : హరినామము కడు ఆనందకరము ।
మరుగవొ మరుగవొ మరుగవొ మనసా ॥ ॥ హరినామము ॥

**02.** చరణం : నలినాక్షుని శ్రీ నామము ।
కలిదోషహరము కైవల్యము ।
ఫలసారము బహుబంధ మోచనము ।
తలచవొ తలచవొ తలచవొ మనసా ॥ ॥ హరినామము ॥

**03.** చరణం : నగధరు నామము నరక హరణము ।
జగదేక హితము సమ్మతము ।
సగుణ నిర్గుణము సాక్షాత్కారము ।
పొగడవొ పొగడవొ పొగడవొ మనసా ॥ ॥ హరినామము ॥

**04.** చరణం : కడగి శ్రీ వేంకటపతి నామము ।
బడిబడినే సంపత్కరము ।
అడియాలంబిల నతిసుఖమూలము ।
తడవవొ తడవవొ తడవవొ మనసా ॥ ॥ హరినామము ॥

\- - -